మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 26.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+16/12 Pages: 12 +4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 141 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

గురువారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 5-48. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి ఉదయం 9-44. నక్షత్రం: పూర్వాభాద్ర ఉదయం 11-26 వరకు. వర్జ్యం: రాత్రి 8-14 నుంచి రాత్రి 9-42 వరకు. రాహుకాలం: పగలు 1-26 నుంచి పగలు 2-53 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-50 వరకు, పునర్ వర్జ్యం: పగలు 2-41 నుంచి పగలు 3-28 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-01 నుంచి మర్నాడు ఉదయం 6-28 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# అటు 60 ఏండ్లు.. ఇటు పట్టుమని పదేండ్లు!

నాడు ఆరు దశాబ్దాల
వాదన.. వేదన.. రోదన..
నేడు పదంటే పది సంవత్సరాల
ప్రత్యేక పరిపాలన!

అప్పుడు సర్వ రంగ విధ్వంసం..
సబ్బండ వర్గ సమర నాదం..
ఇప్పుడు సకల జన సమ సంక్షేమం..
సర్వతో ముఖ వికాసం!

ఎట్లుండె తెలంగాణ?
ఇప్పుడెట్లున్నది?
మనమే దానికి దృష్టాంతం!
ఊరడిల్లిన మనసే సమాధానం!

### రైతుబంధు

ఏటా ఎకరానికి రూ. 10వేల చొప్పున 67 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం. ఇప్పటి వరకు 11 విడతల్లో రూ. 72,815 కోట్లు రైతుల ఖాతాల్లో జమ.

### రైతుబీమా

కారణం ఏదైనా కావొచ్చు.. రైతు మరణిస్తే ఆ రైతు కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం. ఇప్పటి వరకు 1,11,320 మంది రైతు కుటుంబాలకు రూ. 5,566 కోట్ల పరిహారం అందజేత.

### ఉచిత విద్యుత్తు

ఏటా రూ. 10,500 కోట్ల ఖర్చు. 27.60 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు. ఇప్పటి వరకు ఉచిత విద్యుత్తు కోసం మొత్తంగా రూ. 90 వేల కోట్లు ఖర్చు.

### రుణమాఫీ

2014, 2018లో రూ. లక్ష చొప్పున రుణమాఫీ. రెండు పర్యాయాల్లో కలిపి ఇప్పటి వరకు 58.29 లక్షల మంది రైతులకు చెందిన 36 వేల కోట్ల రుణాలు మాఫీ.

### కల్యాణలక్ష్మి

ఈ పథకం కింద ఒక్కో అమ్మాయికి రూ. 100016 కానుక. ఇప్పటి వరకు మొత్తం లబ్ధిదారులు 13,15,297 మంది. ఖర్చు చేసిన మొత్తం రూ.11,566 కోట్లు

### ఆసరా పింఛన్లు

దివ్యాంగులకు రూ.4,016, మిగతా వారికి రూ.2,016 చొప్పున అందజేత. మొత్తం 44, 74,682 మంది లబ్ధిదారులు. పింఛన్ల కోసం ఇప్పటి వరకు చేసిన ఖర్చు రూ.58,696 కోట్లు.

### మన ఊరు – మన బడి

ఈ పథకం కింద రాష్ట్రంలోని 26,072 స్కూళ్లను బాగు చేయాలని నిర్ణయం. తద్వారా 19.84 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగం. ఈ పథకానికి మొత్తం అయ్యే ఖర్చు రూ. 7289 కోట్లు. తొలి విడతలో రూ. 3,497.62 కోట్లతో 9123 స్కూళ్ల అభివృద్ధి.

### సీఎం బ్రేక్‌ఫాస్ట్

ఈ పథకం ద్వారా 23 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి. ఈ పథకానికి ఏటా రూ. 400 కోట్ల ఖర్చు.

### బతుకమ్మ చీరలు

ఏటా కోటి మంది మహిళలకు చీరల పంపిణీ, ఇందు కోసం ఏటా 350 కోట్ల ఖర్చు. ఇప్పటి వరకు రూ. 2,500 కోట్లు ఖర్చు చేసింది.

### గురుకులాలు

తెలంగాణ ఏర్పాటుకు ముందు 291 ఉంటే ప్రస్తుతం ఇవి 1,001 కి పెంపు. ఇందుకోసం చేసిన ఖర్చు రూ.30వేల కోట్లకు పైగా. గురుకులాల్లోని ఒక్కో విద్యార్థిపై ఖర్చు 1.25 లక్షలు. 6.5 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి. విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం తప్పింది.

### కేసీఆర్ కిట్

ఈ పథకం కింద ప్రభుత్వ దవాఖానాల్లో కాన్పు అయిన తల్లులకు రూ. 15వేల విలువైన సాయం అందజేత. 13.90 లక్షల మందికి సాయం. ఇందుకోసం ఇప్పటి వరకు రూ.1,262 కోట్లు ఖర్చు చేసింది.

## సంక్షేమ కుటుంబం



మహబూబ్‌నగర్ జిల్లా రూరల్ మండలం కోటకద్ర గ్రామంలో కేసీఆర్ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులంతా ఒక చోటుకు వచ్చి ఆనందాన్ని పంచుకున్న అపురూపదృశ్యం | ఫొటో- బందిగె గోపి

**3.17cr** తెలంగాణ ఓటర్లు

**119** నియోజకవర్గాలు

**3** మూడో ఎన్నికల సమరం

**నవంబర్ 30న పోలింగ్**
**ఫలితాలు డిసెంబర్ 3**

**360+** సంక్షేమ, అభివృద్ధి పథకాలు

**1** ఒకటే లక్ష్యం ప్రగతి-శీల తెలంగాణ రాష్ట్రం

నమస్తే తెలంగాణ

## తెలంగాణ జైత్రయాత్ర 2023

హ్యాట్రిక్ కారు.. హ్యాట్రిక్ సారు

అసెంబ్లీ ఎన్నికలపై 'నమస్తే తెలంగాణ' నాలుగు పేజీల ప్రత్యేక అనుబంధం...

*నేటి నుంచి మీ కోసం!*

ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ దాదాపు పదేండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్నది. ముచ్చటగా మూడోసారి ప్రజలిచ్చే తీర్పు కోసం నిలబడుతున్నది. తెలంగాణలో పదేండ్ల కిందట ఏముండె? ఎట్లుండె? ఇప్పుడేమున్నది? ఎట్లున్నది? తరచి చూసుకోవాల్సిన తరుణమిది! తీర్పు ఇవ్వడానికి ముందు, జరిగిన మార్పు తెల్వాలి కదా! కడుపులో బిడ్డ నుంచి మూడు కాళ్ల ముసలవ్వ దాకా ఒరిగిందేమిటి? జరిగిందేమిటి? పల్లె నుంచి పట్నం దాకా తరుగైందేమిటి? మెరుగైందేమిటి? సాగు సాగిందెట్ల? బాగు కలిగిందెట్ల? మాయలెవరివి? మాటలెవరివి? మన కోసం నిలిచి గెలిచిన మంచి మనసు ఎవరిది? నిన్నటి మోసం నుంచి నేటి తరం నేర్చుకోగల తెలివిడి ఏమిటి? ఈ ప్రశ్నలకిచ్చే సూటి మాటే, రేపటి మన ఓటు! 'సర్–కారేం' చేసింది? సారేం చేసిండు?.. తెలుసుకుంటేనే ఈవీఎంపై నొక్కే మీటకు సార్థకత. బతికి చెడ్డమా? చెడి బతికినమా? కొల్చుకుని తేల్చుకుంటేనే వేసే ఓటుకు విలువ. కాళోజీ ఆనాడు అన్నట్టు ఒకే ఒక్క సిరా చుక్క... ఈనాడు మీ చూపుడు వేలిపై వేసే ఒకే ఒక్క సిరా చుక్క.. లక్ష మెదళ్లకు కదలిక! నిజాన్ని చదవండి.. నిబద్ధంగా నడవండి.. తెలంగాణను గెలిపించండి!!

**- నమస్తే తెలంగాణ (హైదరాబాద్)**



### కేసీఆర్ విజనరీ లీడర్

అంటున్న పద్మభూషణ్ గ్రహీత డాక్టర్ చెన్నమనేని హనుమంతరావుతో నమస్తే తెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

తొమ్మిదేండ్ల తెలంగాణ పురోగతి

### సప్త విప్లవాల సమ్మిళితం

అప్పటి– ఇప్పటి అభివృద్ధిని చూపే 'రెయిన్‌బో రివల్యూషన్'

### రేవంత్ ఇలాఖాలో నరేందర్ తడాఖా

కొడంగల్ దంగల్‌పై ప్రత్యేక కథనం..